క్లుప్తంగా

క్రికెట్ టోర్నీ ప్రారంభం



జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్తపల్లి: మండలంలోని శివపురం గ్రామంలో ఈస్టర్‌ను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ టోర్నీని శనివారం కొత్తపల్లి సీఎస్ఐ సంఘం పాస్టర్ల చైర్మన్ రెవ.బి.భరత్‌దివాకర్‌బాబు, మండల కో–ఆప్టెడ్ మెంబర్ మహమ్మద్ గౌస్ ప్రారంభించారు.

వాసుదేవరావును ఆదర్శంగా తీసుకోవాలి



వాసుదేవరావు చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నందికొట్కూరు: శ్రీకాకుళం రైతాంగ సాయుధ పోరాట యోధుడు వాసుదేవరావును యువత ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి నరసింహులు సూచించారు. శనివారం పార్టీ కార్యాలయంలో వాసుదేవరావు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరసింహులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం సాయుధ పోరాటమే ఏకైక మార్గమని నమ్మి తుది శ్వాస విడిచే వరకు ఆయన పోరాటం చేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గోపాల్, తిక్కయ్య, గోవిందు, తిమ్మన్న, దేవన్న, భాస్కర్, రామకృష్ణ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా విగ్రహాల ప్రతిష్ట



ప్రతిష్ఠించిన నూతన విగ్రహం వద్ద భక్తులు

పాములపాడు: మండలంలోని మిట్టకందాల గ్రామంలో శనివారం జంబులా పరమేశ్వరి, సుంకులా పరమేశ్వరి, గంగమ్మ, లింగమయ్య నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచి పురోహితులు ప్రాతఃకాల పూజలు, యంత్ర విగ్రహ అభిషేకాలు, వృషభ లగ్న శుభపుష్కరాంశంలో యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ పూర్తి చేశారు. అనంతరం హోమాలు, బంబకాళాన్యాసములు, నేత్రోన్మలనం, కుష్మాండబలి, కక్షజ్వాల కలశ ఉద్వాసన, పూర్ణాహుతి, తీర్థ ప్రసాదాలు, మహామంగళహారతి, వేద స్వస్తితో ముగించారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య పూజల్లో పాల్గొన్నారు.

ఆర్టీసీని అభివృద్ధిబాటలో నడపండి



డిపోకు లాభాలు తెచ్చిన డ్రైవర్, కండక్టర్‌లకు అవార్డు అందిస్తున్న డీఎం

ఆత్మకూరు: ఆర్టీసీని అభివృద్ధిబాటలో నడపాలని డిపో మేనేజర్ వినయ్‌కుమార్ సూచించారు. శనివారం స్థానిక ఆర్టీసీ డిపోలో డిపోకు ఈనెలలో ఎక్కువ ఆదాయం తెచ్చిన కండక్టర్లు లక్ష్మి, మూర్తుజాబీ, రామలింగారెడ్డి, నాగన్న, సీఎస్ ఆచారి, గోవింద్, రూపరాణి, ఈ.వి.రమణ, అత్యధిక కేఎంపీఎల్ తెచ్చిన డ్రైవర్లు దర్గయ్య, ఓబులేష్, రమణ, పీఆర్‌సీ రెడ్డి, సీసీఎం రెడ్డి, నీలయ్య, చెన్నయ్యలకు ఆయన అవార్డులు, ప్రశంసా పత్రాలు అందజేసి, సన్మానించారు. కార్యక్రమంలో డిపో సీఐ బి.కె.నాయక్, ఎం.ఎం.బాషా పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

రుద్రవరం: మండల పరిధిలోని వెలగలపల్లె పొలిమేరలో వెలసిన లక్ష్మీగోదా సమేత వాసాపురం వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనుల నిమిత్తం రుద్రవరం గంగిశెట్టి తిమ్మయ్య, రమాదేవి దంపతులు రూ.1.5లక్షల నగదును విరాళమిచ్చారు. శనివారం వారు ఆలయ కమిటీ చైర్మన్ మధుసూదనరెడ్డికి అందజేశారు. ఆలయంలో కొలువై ఉన్న పాత వాసాపురం వేంకటేశ్వర స్వామి విగ్రహానికి వెండి తొడుగుకు తమ వంతు సాయం అందించినట్లు దాతలు తెలిపారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నంద్యాల(న్యూటౌన్): నంద్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికను శనివారం పాణ్యం డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్నికల అధికారి రమేష్, అబ్జర్వర్ మురళీమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లాలోని 52 మంది అధ్యాపకులు ఉండగా 50 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకటప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దివాకర్, సహాయ కార్యదర్శిగా దస్తగిరి, ట్రెజరర్‌గా శ్రీనివాసరెడ్డి, సెక్రటరీగా భాగ్యమ్మ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాపోరు, పెద్దయ్యను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మెరిసిన విద్యాకుసుమాలు

ఇంటర్ ఫలితాల్లో పేదింటి విద్యా కుసుమాలు మెరిశాయి. తల్లిదండ్రులు, అధ్యాపకుల ప్రోత్సాహంతో కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి అధిక మార్కులు సాధించి ఔరా అనిపించారు. శనివారం విడుదలైన ఇంటర్ ఫలితాల్లో నందికొట్కూరు, శ్రీశైలం నియోజకవర్గాల ప్రభుత్వ కళాశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లు మంచి ఫలితాలు సాధించాయి.

- ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన ప్రభుత్వ కళాశాలలు
- అధిక మార్కులతో అదరగొట్టిన విద్యార్థులు



చంద్రిక (862)



సౌమ్య (839)

ఆత్మకూరు: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ రెండో సంవత్సరం విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్యామల తెలిపారు. ఇంటర్ రెండో సంవత్సరంలో 16 మంది విద్యార్థినులకు 16 మంది పాసయ్యారన్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 33 మంది విద్యార్థులకు గానూ 28 మంది ఉత్తీర్ణత సాధించడంతో 85 శాతం ఫలితాలు నమోదయ్యాయన్నారు. మొదటి సంవత్సరంలో సరస్వతి 496, మౌనిక 408, సుజాత 400 మార్కులు సాధించినట్లు చెప్పారు. సెకండియర్‌లో చంద్రిక 862, సౌమ్య 839 మార్కులు సాధించారన్నారు. అనంతరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను అధ్యాపకులతో కలిసి ఆమె అభినందించారు.

● ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్‌కళాశాలలో మొదటి ఇంటర్‌లో 142 మంది విద్యార్థులకు గానూ 34 మంది పాసై 24 శాతం ఫలితాలు మాత్రమే నమోదైయ్యాయి. ఒకేషనల్ గ్రూపులో 156 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 76 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ రఘురామాచార్యులు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 70 మంది పరీక్షలు రాయగా 42 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 60 శాతం ఫలితాలు నమోదయ్యాయి. ఇంటర్ ఒకేషనల్ రెండో సంవత్సరంలో 84 మందికి గానూ 72 మంది విద్యార్థులు పాసు కాగా 86 శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.



చరణ్ (814,ఎంపీసీ)



షేక్.అన్‌పాల్ (439,ఎంపీసీ)



ధరణి (956, ఎంపీసీ)

నందికొట్కూరు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 86 శాతం ఉత్తీర్ణత సాధించగా ఎంపీసీలో మనీషా 954 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ షేక్షావలి తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో షేక్.అన్‌ఫాల్ 439, షేక్ ఖాతేజ 417, రెండో సంవత్సరం ఎంపీసీలో కే.చరణ్–814, డీ. రెహన–790, ఎం ముబీనా–746 సాధించినట్లు ప్రిన్సిపల్ చెప్పారు. నంది జూనియర్ కళాశాలలో ఎంపీసీలో ఎస్.ఎం.డీ అఖిల్ 990 మార్కులు సాధించగా మొదటి సంవత్సరం ఎంపీసీలో ఆర్.అమృత 464, సీఈసీలో ఎం నిఖిత 458, బైపీసీలో జీ.రోహిణి 434 మార్కులు సాధించగా, రెండోవ సంవత్సరం ఎంపీసీలో ఎస్.ఎం.డీ అఖిల్ 990, ఎంపీసీలో ఏ.దీక్షిత 989, సీఈసీలో ఎస్.దివ్య లక్ష్మి 922 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీకాంత్ తెలిపారు.
మిడుతూరు మోడల్ స్కూల్ మొదటి సంవత్సరం ఎంపీసీలో బీ.పూజిత 435, కే.జ్యోత్స్న 425, బైపీసీలో ఎస్. స్వప్న 423, సీఈసీలో కే.సౌమ్య 411, రెండో సంవత్సరం ఎంపీసీలో టీ.ధరణి–956, డీ. అఫ్రీద్–948, ఎస్. అలియా–934, బైపీసీలో డీ, భారతి–977, పీ. అరీఫా 945, జీ. ప్రసన్న 935, సీఈసీలో జీ. సమీరా–853 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సలీంబాషా తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం ఎంపీసీలో రేణుక 406, రెండో సంవత్సరం బైపీసీలో అనుషా 920 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్ చెప్పారు. కేజీబీవీలో మొదటి సంవత్సరంలో మల్లేశ్వరి 436, అనిత 423 మార్కులు సాధించినట్లు ఎస్.ఓ విజయలక్ష్మి తెలిపారు.



కే.ఆనందజ్యోతి (983)



పి. నవ్యకళ (982)



కే.అనిత (976)



కే. ప్రత్యూష (957)



జి. కావేరి (927)



బి. లక్ష్మీప్రసన్న (790)



జి. నీలావతి (429)



టి.భారతీ (427)

పగిద్యాల: మండల పరిధిలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల మంచి ఫలితాలు సాధించింది. బైపీసీలో 39 మంది విద్యార్థులకు గానూ 39 మంది, ఎంపీసీలో 31 మంది విద్యార్థులకు 29 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమణమ్మ తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో 37 మందికి గానూ 37 మంది పాసయ్యారన్నారు. ఎంపీసీలో 32 మందికి గానూ 31 మంది పాసైనట్లు తెలిపారు. బైపీసీలో ఎం.పల్లవి 429, బి.అమృత 429, ద్వితీయ సంవత్సరంలో కే. ఆనందజ్యోతి 983, పి.నవ్యకళ 982, మొదటి ఎంపీసీలో ఎస్.మేఘన 452, జి.రంజిత 452, ద్వితీయ ఎంపీసీలో కే.అనిత 976, కే.ప్రత్యూష 957 మార్కులు సాధించారు. ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరంలో 77 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 56 మంది, రెండవ సంవత్సరంలో 38 మందికి గానూ 35 మంది పాసైనట్లు ప్రిన్సిపాల్ సుజన చెప్పారు. ఎంపీసీ మొదటి సంవత్సరంలో జి.నీలావతి 429, బైపీసీలో సమ్రీన్ 421 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం ఎంపీసీలో జి.కావేరి 927, బైపీసీలో హేమలత920 మార్కులు సాధించారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 18 మంది విద్యార్థులకు గానూ ఏడుగురు పాసయ్యారు. అందులో టి.భారతీ 427 మార్కులు సాధించింది.



హరీష్ (958, బైపీసీ)



పూజిత (955, బైపీసీ)



ఎం.స్వప్న (933, బైపీసీ)



డి.హుసేని (976, ఎంపీసీ)



శివకుమార్ 959, ఎంపీసీ)

జూపాడుబంగ్లా: స్థానిక మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపీసీలో 19 మంది విద్యార్థులకు గానూ 17 మంది ఉత్తీర్ణత సాధించారు. పూజిత 955, ప్రణతి 947 మార్కులు సాధించారు. ఎంపీసీలో 17 మంది విద్యార్థులకు గానూ 9 మంది, సీఈసీలో 22 మందికి గానూ 9 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ రమేష్ తెలిపారు. ప్రథమ ఏడాది బైపీసీలో 43 మందికి గానూ 28 మంది, ఎంపీసీలో 17 మందికి గాను 9 మంది, సీఈసీలో 25 మంది విద్యార్థులకు గాను ఐదుగురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ ఏడాది బైపీసీలో 22 మందికి 20 మంది ఉత్తీర్ణత సాధించారు. అందులో హరీష్ 958 మార్కులు సాధించాడు. ఎంపీసీలో 33 మందికి 33 మంది ఉత్తీర్ణత కాగా డి.హుసే 976, శివకుమార్ 959 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి తెలిపారు. ప్రథమ బైపీసీలో 34 మందికి గాను 26 మంది, ఎంపీసీలో 37 మందిలో అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. కేజీబీవీలో సెకండియర్ బైపీసీలో 33 మందికి గాను 24 మంది ఉత్తీర్ణత కాగా ఎం.స్వప్న 933 సాధించినట్లు ఎస్‌ఓ యశోద తెలిపారు. ఫస్టియర్ బైపీసీలో 38 మందికి గాను 12 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు.

● శ్రీశైలంప్రాజెక్ట్: ఇంటర్ ఫలితాల్లో శ్రీశైలం గిరిజన గురుకుల విద్యార్థులు ప్రతిభ చాటారు. సెకండియర్‌లో 95, ఫస్టియర్‌లో 73 శాతం ఉత్తీర్ణత సాధించారు. గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాలలో మొదటి సంవత్సరంలో 94 శాతం, రెండవ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు.



సుష్మిత (969, ఎంపీసీ)



మంజుల (968, బైపీసీ)



కవిత (456, ఎంపీసీ)



రమ్య (424, బైపీసీ)



షాహిద (458, సీఈసీ)

పాములపాడు: ఇంటర్ ఫలితాల్లో అమ్మాయిలే టాపర్స్‌గా నిలిచారు. ఏపీ మోడల్ స్కూల్‌లో ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో సుస్మిత 969, కీర్తి 927, బైపీసీలో మంజుల 968, మౌలాబీ 929, మనీష 929, సీఈసీలో శృతి 883 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో కవిత 456, బైపీసీలో రమ్య 424, సీఈసీలో షాహిద 458 మార్కులు సాధించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 67 మందికి గానూ 54 మంది, ద్వితీయ సంవత్సరంలో 35 మందికి గానూ 33 మంది ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీలో మొదటి సంవత్సరం లో 29 మందికి గానూ 9 మంది, ద్వితీయ సంవత్సరంలో 8 మందికి గానూ ఇద్దరు పాసైనట్లు ఆయా కళాశాలల ప్రిన్సిపాళ్లు నాగరవీంద్ర, వెంకటేశ్వర్లు, ఎస్‌ఓ రాజ్యలక్ష్మి తెలిపారు.



మీనిగ సుజాత

మహానంది: ఏపీ మోడల్ స్కూల్‌లో సెకండియర్ ఇంటర్‌లో 41 మందికి గానూ 27 మంది విద్యార్థులు పాసు కాగా మీనిగ సుజాత 956 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ కె.లక్ష్మణరావు తెలిపారు. ఫస్టియర్ ఇంటర్‌లో 94 మందికి గాను 53 మంది పాసయ్యారన్నారు. కేజీబీవీలో 11 మందికి గానూ ఏడుగురు విద్యార్థినులు పాసైనట్లు ప్రిన్సిపాల్ హర్షిత తెలిపారు.



యు.హరిప్రియ(449, ఎంపీసీ)



మధులత (952, బైపీసీ)

బండి ఆత్మకూరు: ఇంటర్ ఫలితాల్లో స్థానిక ఏపీ మోడల్ స్కూల్ 75 శాతం ఉత్తీర్ణత సాధించింది. మొదటి సంవత్సరంలో 77 మందికి గానూ 51 మంది, రెండో సంవత్సరంలో 59 మందికి గానూ 50 మంది ఉత్తీర్ణులయ్యారు. ఫస్టియర్ ఎంపీసీలో యు.హరిప్రియ 449, వి.సౌమ్య 447, బైపీసీలో వి.మధులోహిత 422, జి.తిరుమలేశ్ 422, సీఈసీలో ఎస్.సాయిప్రియ 449, ఎ.హుసేనమ్మ 422 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో సి.శిరీష 948, బైపీసీలో వి.సుబ్బమ్మ 954, ఎస్.మధులత 952 మార్కులు సాధించారు. జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 100 మందికి గానూ 26 మంది, రెండో సంవత్సరంలో 71 మందికి గానూ 46 మంది ఉత్తీర్ణత సాధించారు. సీనియర్ బైపీసీలో కరిష్మా 925 మార్క్‌లు సాధించింది. కేజీబీవీలో మొదటి సంవత్సరంలో 29 మందికి గానూ ఐదుగురు, రెండో సంవత్సరంలో 16 మందికి గానూ ఐదుగురు ఉత్తీర్ణులయ్యారు.

ధర్నాను విజయవంతం చేయండి



పాములపాడులో కూలీలతో మాట్లాడుతున్న శివ నాగరాణి

పాములపాడు/పగిద్యాల: ఉపాధి కూలీల వేతనాలు మంజూరు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 15న కలెక్టరేట్ ఎదుట చేపట్టనున్న ధర్నాకు తరలి రావాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శివనాగరాణి కోరారు. శనివారం పాములపాడు, పగిద్యాల మండలాల పరిధిలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల ద్దకు వెళ్లి ధర్నాకు రావాలని ఆమె సూచించారు. ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్‌లో నిధులు పెంచకుండా ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. కూలీలకు రోజుకు రూ.600 కూలీ ఇచ్చి 200 రోజులు పనిదినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలన్నారు. సమస్యల పరిష్కా రం కోసం చేపట్టనున్న ధర్నాకు ప్రతి ఉపాధి కూలీ రావాలన్నారు. ఆమె వెంట సంఘం జిల్లా సహాయ కార్యదర్శులు బాలయ్య, నరసింహనాయక్, నాయకులు ఎం.కర్ణ, ఓబులేసు, ఈశ్వరమ్మ, కేవీపీఎస్ నాయకురాలు గంధం ఉసేనమ్మ ఉన్నారు.

మద్యం జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దు


● ఎక్సైజ్ ఎస్పీ వి.రాముడు



వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని పరిశీలిస్తున్న ఎక్సైజ్ ఎస్పీ

ఆత్మకూరు: ప్రజలు, యువత మద్యం జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోరాదని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్పీ వి.రాముడు సూచించారు. శనివారం ఆత్మకూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వ్యసన విముక్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన.. మద్యం, మత్తుకు వ్యసనం కావడం, బానిస కావడం వల్ల సామాజికంగా, ఆర్థికంగా, ఆరోగ్యపరంగా కలిగే అనర్థాలను ప్రజలకు వివరించారు. ప్రజలు కష్టపడి పని చేయాలని, పిల్లలను చదివించడంలోనూ, వ్యవసాయంలో రాణించడంలోనూ పోటీ పడాలన్నారు. నాటుసారా, మద్యం జోలికి వెళ్లి విలువైన జీవితాన్ని వృథా చేసుకోరాదన్నారు. నాటుసారా కాయడం, అమ్మడం చట్టరీత్యా నేరమన్నారు. ఎవరైనా వీటికి పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైద్యులు కవిత, ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ కిషోర్, ఎస్‌ఐలు జగదీష్, వీరస్వామి పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న న్యాయమూర్తులు



న్యాయమూర్తికి స్వామివారి శేషవస్త్రాన్ని అందించి సత్కరిస్తున్న ఈఓ

శ్రీశైలంటెంపుల్: గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ భార్గవ్ డి కరియా, జస్టిస్ ఎమేష్ అమ్రిత్‌లాల్ త్రివేది శనివారం శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. రాజగోపురం వద్ద ఈఓ ఎం.శ్రీనివాసరావు వారికి స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి శేషవస్త్రాలను, లడ్డుప్రసాదాలను, జ్ఞాపికను అందించి సత్కరించారు.

మల్లన్నకు నృత్యనీరాజనం



నృత్యప్రదర్శనలో కళాకారులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళావేదికపై కర్ణాటక రాష్ట్రం బెంగళూరుకు చెందిన ఎస్.దీపక్, బృందం వారి సంప్రదాయ నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో గణపతిప్రార్థన, శివతాండవం, జతిస్వరం, అఖిలాండేశ్వరి, శివశివ శంకర, నమశ్శివాయ, అమ్మ పరమేశ్వరి తదితర గీతాలకు ధృతిప్రదీప్, ఆరుషి శరవణన్, శ్రద్ధరాజ్ తదితరులు నృత్య ప్రదర్శన చేశారు.

పైప్‌లైన్ పనుల అడ్డగింత

నందికొట్కూరు: ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం నుంచి ఓర్వకల్లు మండలంలోని స్టీల్ ప్లాంట్ కోసం నీటిని తరలిస్తున్న పైపులైన్ పనులు ఆపాలని వివిధ పార్టీ నాయకులు మన్సూర్, చాంద్‌బాషా, రఘురామమూర్తి, నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం బ్రహ్మంగారి మఠం వద్ద జరుగుతున్న పైపులైన్ పనులను వారు అడ్డుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యం, రమేష్, లాలు, రంగయ్య, విజయకుమార్, లడ్డూ, తిక్కయ్య పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ ఎక్కి వ్యక్తి మృతి

నందికొట్కూరు: మిడుతూరు మండలం నాగలూటి గ్రామ గ్రానైట్ గనుల్లో ట్రాక్టర్ ట్రాలీ ఎక్కి వ్యక్తి మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. మిడుతూరు ఎస్‌ఐ ఓబులేసు తెలిపిన వివరాలు.. నందికొట్కూరు మండలం బ్రాహ్మణకొట్కూరు గ్రామానికి చెందిన చిన్న అల్లబకాష్(55) ట్రాక్టర్ పనులకు వెళ్లాడు. ఎండకు ట్రాక్టర్ ట్రాలీ కింద సేద తీరుతుండగా డ్రైవరు గమనించకుండా స్టార్ట్ చేసి ముందుకు కదిలించడంతో అతడి మీద వెళ్లింది. ప్రమాదంలో అల్లబకాష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి, కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

వ్యక్తిపై కేసు నమోదు

బండి ఆత్మకూరు: మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన పెద్ద వెంకటేశ్వర్లుపై కేసే నమోదు చేపినట్లు ఎస్‌ఐ జగన్‌మోహన్ తెలిపారు. మంజుల శివ అనే వ్యక్తి ఇంట్లో టిలో నిద్రిస్తుండగా శుక్రవారం మధ్య రాత్రి పెద్ద వెంకటేశ్వర్లు లోపలకు ప్రవేశించి వాగ్వాదానికి దిగి భయాందోళనలకు గురి చేయడంతో బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

సంక్షిప్తం

మహానందిలో పెళ్లిళ్ల సందడి

మహానంది: మహానందిలో శనివారం వీకెండ్‌తో పాటు పెళ్లిళ్లు అధికంగా ఉండటం, పౌర్ణమి తిథి, హనుమాన్ విజయోత్సవ శుభ ముహూర్తాలు కలిసి రావడంతో భక్తుల సందడి నెలకొంది. ఆలయ ప్రాంగణంలో పెళ్లిళ్లకు హాజరైన వారు కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామి వారితో పాటు ఉప ఆలయాలను సందర్శించి పూజలు చేపట్టారు.

మురుగు కాలువ ఏర్పాటు చేయాలి

ఆత్మకూరు: పట్టణంలోని అర్బన్ కాలనీలో డ్రైయినేజీ సౌకర్యం కల్పించాలని, వీధి లైట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి సరఫరా చేసే పైపులైన్లకు మరమ్మతులు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి ఎ.రణధీర్, శాఖ కార్యదర్శి షేక్ఇస్మాయిల్ అధికారులను కోరారు. సమస్య పరిష్కారం కోరుతూ శనివారం కాలనీ వాసులతో సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.

మల్లన్న సేవలో ఏపీ చీఫ్ విప్

శ్రీశైలంటెంపుల్: ఏపీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు దంపతులు శనివారం శ్రీశైల భ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. వారికి రాజగోపురం వద్ద దేవస్థాన ఈఓ ఎం.శ్రీనివాసరావు, అర్చకస్వాములు, అధికారులు స్వాగతం పలికారు. దర్శ నం అనంతరం స్వామివారి శేషవస్త్రాలను, లడ్డుప్రసాదాలను, జ్ఞాపికను అందించి సత్కరించారు.

సీతారామపురంలో ఘర్షణ

మహానంది: సీతారామాపురంలో రెండు వర్గాల మధ్య మనస్పర్ధల విషయంలో చోటు చేసుకున్న ఘర్షణలో ఏడుగిరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి శనివారం రాత్రి తెలిపారు. గ్రామానికి చెందిన ఆంజనేయులు, నాగనర సింహులు మధ్య జరిగిన ఘర్షణలో నాగనరసింహుడుతో పాటు మరో ఇద్దరు దాడి చేయడంతో ఆంజనేయులు గాయపడ్డాడని, అతని ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు. ఇదే కేసులో నాగనరసింహుడిపై దాడి చేసిన అంజనేయులు వర్గానికి చెందిన నలుగురిపై కూడా కేసు నమోదు చేశామన్నారు.

పశుగ్రాసం ట్రాక్టర్ దగ్ధం

నందికొట్కూరు: మిడుతూరు మండలం పైపాలెం గ్రామంలో శనివారం విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం ట్రాక్టర్ దగ్ధమైంది.

మే 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

జూపాడుబంగ్లా: మే 12 నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించనున్నట్లు మోడల్, గురుకుల, కేజీబీవీ ప్రిన్సిపాళ్లు రమేష్, సత్యనారాయణమూర్తి, యశోద తెలిపారు. శనివారం వారు వేర్వేరుగా మాట్లాడుతూ ఫెయిల్ అయిన విద్యార్థులకు సబ్జెక్టుల వారీగా నిర్ణీత ఫీజు చెల్లించి సప్లిమెంటరీ పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రాక్టికల్స్ మే 28 నుంచి జూన్ 1 వరకు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉపాధి బిల్లులు మంజూరు చేయాలి



జీపు జాతా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

నందికొట్కూరు: ఉపాధి పనుల పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని సీపీఎం నాయకులు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం నాయకులు మండలంలోని పలు గ్రామాల్లో జీపు జాతా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది వారాల నుంచి బిల్లులు ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం కూలీల కడుపుకొడుతోందన్నారు. ఈనెల 15న కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీలతో కలిసి ధర్నా చేయనున్నట్లు చెప్పారు. కూలీలు పెద్ద ఎత్తున హాజరై ధర్నాను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నరసింహనాయక్, ఫక్కీర్‌సాహెబ్, కర్ణ, ఓబులేసు, వెంకటేశ్వర్లు, కృష్ణ, రంగస్వామి పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మహానంది: బొల్లవరం గ్రామంలో మల్లమ్మ సమేత గంగాదేవి ఆలయ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేకువజామున నుంచి అభిషేకాలు, కుంకుమార్చనలు, హోమాలు, మండపారాధన పూజలు చేపట్టారు. ఆలయంలో కొలువైన అమ్మవారు లలితా త్రిపుర సుందరిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గోపవరం గ్రామంలోని కొత్తపేటలో బొడ్డాయి ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.